ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 303 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-

బుధవారం 04 జూన్ 2025

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు:కిరణ్ రిజిజు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ పై సమావేశాల కోసం విపక్షాలు పట్టుపడుతున్న వేళ ఈ ప్రకటన వెలువడింది.

జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆ రోజు ఉదయం 11లకు రాజ్యసభ, లోక్సభ సమావేశమవుతాయని వెల్లడించారు. ఈ సమావేశ తేదీలను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంట్ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.



ఓ పక్క విపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్లు ప్రత్యేకంగా సమావేశ పర్చాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిజు స్పందిస్తూ.. వర్షాకాల సమావేశాల్లో అన్ని అంశాలను పార్లమెంట్ నిబంధనల ప్రకారం చర్చిస్తామని చెప్పారు. ఇక ఆపరేషన్ సిందూర్ తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంగళవారం ఇండియా కూటమికి చెందిన 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశాయి. దీనిపై ఢిల్లీలో జరిగిన కూటమి సమావేశంలో కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, దీపేందర్ హుడా, తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఓబ్రియెన్, రాష్ట్రీయ జనతాదళ్ నేత మనోజ్ ఝా, సమాజ్వాదీ పార్టీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ సహా పలు పార్టీల నేతలు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సమావేశంలో పాల్గొనకపోయినా ప్రత్యేక సమావేశం కోసం ప్రధానికి విడిగా లేఖ రాయనున్నట్లు వెల్లడించింది. బడ్జెట్ సమావేశాలు ఈ ఏడాది జనవరి 31న మొదలై.. ఏప్రిల్ 4న ముగిసిన విషయం తెలిసిందే.

మంత్రులు దూకుడు పెంచాలి.. జనంతో మమేకం కావాలి:సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు.

అమరావతి, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలవరం - బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు.

క్యాబినెట్ నిర్ణయాలివే..

- సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం
- వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం
- రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్కు ఆమోదం
- కుప్పంలో రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్ఫండ్ విడుదలకు ఆమోదం
- సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు
- 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం
- వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం
- పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలి.

ప్రజా తీర్పునకు ఏడాది పూర్తి..

క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబుకు అభినందనలు

ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది.

అమరావతి, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని ఆశీర్వదిస్తూ ప్రజలు తీర్పు ఇచ్చి ఏడాదైన సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని మంత్రులు అభిప్రాయపడ్డారు. అనంతరం బల్లలు చరుస్తూ సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల, శ్రీకాకుళం జిల్లాలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్పై చర్చిస్తున్నట్లు సమాచారం.

'యువగళం' పాదయాత్రపై పుస్తకం.. పవన్కు అందజేసిన లోకేశ్

'యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు.

అమరావతి, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): 'యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్తో లోకేశ్ పంచుకున్నారు.

కేసీఆర్ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్:ఎమ్మెల్సీ కవిత

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.

హైదరాబాద్, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. నోటీసులను నిరసిస్తూ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు.



తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. 66 అది కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్. కాళేశ్వరం పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుంది. కేసీఆం గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టు నిర్మించారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. కేసీఆర్ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్ వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయట్లేదు. తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్రెడ్డి స్పందించట్లేదు. గోదావరి-పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. భాజపాలో ఉన్న తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లాడకపోవడం శోచనీయం. గోదావరి-బనకచర్లను ఆపే బాధ్యతను ఆయన తీసుకోవాలి. కాళేశ్వరానికి జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి" అని కవిత అన్నారు.

భాషా వివాద నేపథ్యం... కమలహాసన్ రాజ్యసభ నామినేషన్ వాయిదా

మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్కు రాజ్యసభ స్థానానికి వేయాల్సిన నామినేషనను వాయిదా వేసుకున్నారు.

జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): 'థగ్ లైఫ్' సినిమా ఈవెంట్లో కన్నడ భాషపై మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ భాషా వివాదం నేపథ్యంలో ఆయన రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడాన్ని వాయిదా వేసుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. త్వరలో విడుదల కాబోయే తన చిత్రం 'థగ్ లైఫ్' వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు తెలిపాయి.

కమల్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. 2024 లోక్సభఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. దీంతో కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఇటీవల ఖరారు చేశాయి. ఇటీవల నిర్వహించిన 'థగ్లైఫ్' సినిమా ఈవెంట్లో తమిళం నుంచే కన్నడ పుట్టిందని కమల్ వ్యాఖ్యానించడంతో భాషా వివాదం మొదలయ్యింది. కమల్ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో కర్ణాటకలో థగ్ఎఫ్ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ ఆ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్సీసీ) హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ న్ను మంగళవారం విచారించిన న్యాయస్థానం కమల్పై ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని వ్యాఖ్యానించింది. దీంతో ఈ చిత్రాన్ని కర్ణాటకలో ప్రస్తుతానికి విడుదల చేయకూడదని కమల్ హాసన్ నిర్ణయించారు. అనంతరం, తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ 'కేఎఫ్సీసీ'కి కమల్ లేఖ రాశారు. అయితే, అందులోనూ సారీ చెప్పకపోవడం గమనార్హం.

ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ రైతుల ఆందోళన

మండలంలోని పెద్ద ధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు చేస్తున్న ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది.

రాజోలి, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్): మండలంలోని పెద్ద ధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు చేస్తున్న ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. కొంతకాలంగా 12 గ్రామాల ప్రజలు పరిశ్రమను వ్యతిరేకిస్తుండగా మంగళవారం గాయత్రి కంపెనీ వారు పరిశ్రమ ఏర్పాటుకు కూలీలను తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన ఆయా గ్రామాల రైతులు బుధవారం పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి చేరుకోవడంతో భారీగా పోలీసులు మోహరించారు. అయినప్పటికీ రైతులు, మహిళలు, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి వెళ్లి వారు వేసుకున్న టెంట్లను పీకేసి సామగ్రిని ధ్వంసం చేశారు. అలాగే అక్కడున్న కూలీలను రాళ్లతో తరిమికొట్టారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1889 : సాలార్‌జంగ్ మ్యూజియం ప్రధాన సేకరణ కర్త మీర్ యూసుఫ్ అలీఖాన్ (మూడవ సాలార్‌జంగ్) జననం (మ.1949).
- 1934 : రేడియం మూలకాన్ని కనుగొన్న మహిళా శాస్త్రవేత్త మేరీ క్యూరీ మరణం (జ.1867).
- 1941 : భారతదేశ రసాయన శాస్త్రవేత్త దర్శన్ రంగనాథన్ జననం (మ.2001).
- 1944 : భారతీయ శాస్త్రవేత్త, పత్రికా సంపాదకులు కిడాంబి రఘునాథ్ జననం (మ.2003).
- 1974 : సత్యేంద్రనాథ్ బోస్ మరణం. భారతదేశ భౌతిక శాస్త్రవేత్త. ఈయన గణిత భౌతిక శాస్త్రంలో విశేష గుర్తింపు పొందాడు (జ.1894).
- 1998 : తెలుగు కవి, పరిశోధకుడు ఆరుద్ర మరణం (జ.1925).
- 1946 : గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం జననం (మ.2020). (చిత్రంలో)
- 1984 : భారతీయ నటి, జాతీయ ఉత్తమ నటి పురస్కార విజేత ప్రియమణి జననం.
- 2001 : భారత దేశ రసాయన శాస్త్రవేత్త దర్శన్ రంగనాథన్ మరణం (జ.1941).
- 2004 : భారత లోక్‌సభ సభాపతిగా సోమనాథ్ ఛటర్జీ పదవిని స్వీకరించాడు.
- 2006 : భాషావేత్త బూదరాజు రాధాకృష్ణ మరణం (జ.1932).
- 2019: తెలుగు వికీపీడియా సభ్యుడు ప్రణయ్‌రాజ్ వంగరి 'వికీఛాలెంజ్'లో వరుసగా 1000రోజులు - 1000వ్యాసాలు రాసి ప్రపంచం రికార్డు సాధించాడు.

మీర్ యూసుఫ్ అలీఖాన్

మేరీ క్యూరీ

దర్శన్ రంగనాథన్

కిడాంబి రఘునాథ్

సత్యేంద్రనాథ్ బోస్

ఆరుద్ర

ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

ప్రియమణి

దర్శన్ రంగనాథన్

సోమనాథ్ ఛటర్జీ

బూదరాజు రాధాకృష్ణ

ప్రణయ్‌రాజ్

'సలార్2' కోసం దురుచూస్తున్నాం :ప్రశాంత్ నీలు స్టార్ హీరోల విషెస్

దర్శకుడు ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్, ప్రభాస్ విషెస్ తెలిపారు. వారి అప్కమింగ్ సినిమాల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్ తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్, ప్రభాస్ లు విషెస్ చెప్పారు. 'మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్టు అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. "హ్యాపీ బర్త్డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ" అని తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్స్టాలో షేర్ చేస్తూ.. "క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్కు ఇది పర్ఫెక్ట్ బర్త్డే గిఫ్ట్" అంటూ రాసుకొచ్చారు.

'హరిహర వీరమల్లు' పారితోషికం తిరిగి ఇచ్చిన పవన్ కల్యాణ్

అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన 'హరిహర వీరమల్లు' పారితోషికాన్ని తిరిగి ఇచ్చారు.

ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం కోసం పవన్ తీసుకున్న పారితోషికాన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని ఏఎం రత్నం నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'హరిహర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. 2020లో అధికారికంగా ఈ సినిమా మొదలు కాగా, సుదీర్ఘ కాలం సెట్పైనే ఉండిపోయింది. క్రిష్ దర్శకత్వంలో చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. పవన్ కల్యాణ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమా మరింత ఆలస్యమవుతూ వచ్చింది. గతేడాది జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించడంతో పవన్ ఏపీ డిప్యూటీ సీఎం అయ్యారు. అప్పటి నుంచి ప్రజా సేవకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చారు. అలా మరికొన్ని నెలల పాటు షూటింగ్ వాయిదా పడింది. ఎట్టకేలకు ఇటీవలే ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వంలో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఇన్నేళ్ల పాటు సినిమా సెట్పైనే ఉండటం, నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికంగా అదనపు భారం పడింది. ఈ విషయాలను తెలుసుకున్న పవన్కల్యాణ్ తాను అడ్వాన్గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు. నిర్మాతల గురించి ఆలోచించే నటుల్లో పవన్ కల్యాణ్ ముందుంటారని మరోసారి నిరూపించారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

సిద్ధూ జొన్నలగడ్డ గొప్ప మనసు.. సగం రెమ్యూనరేషన్ వెనక్కి ఇచ్చిన హీరో!

యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ గొప్ప మనసు చాటుకున్నారు. 'జాక్' నిర్మాతకు సగం రెమ్యూనరేషనన్ను వెనక్కి ఇచ్చేశారు.

టాలీవుడ్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల ఈ నటుడు 'జాక్'తో ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో సిద్ధూ ఓ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య నటించిన చిత్రం 'జాక్. ఈ సినిమా కోసం ఈ హీరో రూ.8 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకున్నారట. అయితే, సినిమా విజయం సాధించకపోవడంతో అందులో సగం పారితోషికాన్ని (రూ.4 కోట్లు) వెనక్కి ఇచ్చేయాలని నిర్ణయించుకున్నారు. ఈవిషయం తెలిసిన నెటిజన్లు గొప్ప మనసు చాటుకున్నారని అంటూ హీరోపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సిద్ధూ జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రూపొందుతోన్న ఈ సినిమా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. మనసుని తాకే భావోద్వేగాలతో, ఊహించని మలుపులతో సాగే కథ ఇదని సినీ వర్గాలు వెల్లడించాయి.

రిపబ్లిక్ దిన పత్రిక
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

ఇంటి చిట్కాలు

3 రెట్లు వేగంగా జుట్టు పెరగాలంటే ఉసిరిని ఇప్పుడు చెప్పినట్టు వాడండి, మిగతా సమస్యలూ దూరం

జుట్టు రాలే సమస్య త్వరగా తగ్గిపోయి ఒత్తుగా పెరగాలంటే ఉసిరిని వాడాల్సిందే. అయితే.. ఇప్పుడు చెప్పే విధంగా ఉసిరిని వాడితే మూడు రెట్లు వేగంగా జుట్టు పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ఎలా వాడాలో తెలుసుకుందాం.

పొడవైన జుట్టు ఉండాలని కోరిక ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్ స్టైల్ తో త్వరగా జుట్టు రాలిపోతోంది. ఇక కాలుష్యం కారణంగా హెయిర్ గ్రోత్ పై ప్రభావం పడుతోంది. త్వరగా తెల్ల వెంట్రుకలు వస్తున్నాయి. చివర్లు చిట్లిపోతున్నాయి. వీటితో పాటు మరి కొన్ని సమస్యలూ వస్తున్నాయి. వీటి కోసం రకరకాల ప్రొడక్ట్స్ వాడుతూ ఉంటారు. వీటిలో కొన్ని మాత్రమే సరైన విధంగా పని చేస్తాయి. అయితే..వీటికోసం ఎక్కువగా ఖర్చు పెట్టకుండా నేచురల్ గా జుట్టు ఒత్తుగా పెరిగేందుకు కొన్ని చిట్కాలు పాటించవచ్చు. జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంలో ఉసిరి చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు జుట్టు రాలకుండా ఉంచుతుంది. అయితే..ఉసిరిని నేరుగా కాకుండా ఇప్పుడు చెప్పిన పద్ధతిలో వాడుకుంటే చాలా త్వరగా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. జుట్టు పెరిగేందుకు ఉసిరిని ఎలా వాడాలి. ఎప్పుడు ఎలా తీసుకుంటే హెయిర్ ఫాల్ తగ్గుతుంది. ఈ వివరాలు తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు

ఉసిరితో ఎన్నో లాభాలున్నాయి. ఇమ్యూనిటీని పెంచడం నుంచి హెయిర్ హెల్త్ ని కాపాడడం వరకూ అన్ని విధాలుగా ఇది ఉపయోగపడుతుంది. అయితే..ఉసిరిని ఇప్పుడు చెప్పుకునే పద్ధతిలో వాడినా చాలా వేగంగా జుట్టు పెరిగే అవకాశముంటుంది. ఉసిరితో ఐస్ క్యూబ్స్ తయారు చేసుకుని వాటిని సరైన విధంగా తీసుకుంటే జుట్టు రాలే సమస్య తగ్గిపోతుంది. ఈ క్యూబ్స్ తయారు చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు ఉసిరి ముక్కలు, అల్లం, కరివేపాకు, ఓ నిమ్మకాయ. కేవలం ఈ పదార్థాలతోనే ఆమ్లా క్యూబ్స్ తయారు చేసుకుని రెగ్యులర్ గా వాడుకోవచ్చు. ఇప్పుడు చెప్పే మోతాదులో వీటిని తీసుకుంటే సులువుగా తయారు చేసుకోవచ్చు.

ఎలా తయారు చేసుకోవాలి

ముందుగా కొన్ని ఉసిరి కాయల్ని ముక్కలుగా తరుక్కోవాలి. వీటితో పాటు ఉసిరి ముక్కలకు సరిపడా అల్లం తీసుకోవాలి. వీటినీ ముక్కలుగా చేసుకోవాలి. ఈ ముక్కలతో పాటు కొంత కరివేపాకు వేయాలి. అందులో కాస్తంత నిమ్మరసం పిండాలి. వీటన్నింటినీ బాగా మిక్స్ చేసి జార్ లో వేయాలి. కొన్ని నీళ్లు పోసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సరైన విధంగా వడబోయాలి. పిప్పి అంతా వేరు చేయాలి. కేవలం జ్యూస్ ని మాత్రమే వాడుకోవాలి. అయితే..ఈ జ్యూస్ ని ఐస్ ట్రేలో నింపాలి. ఫ్రిజ్ లో దాదాపు 7 నుంచి 8 గంటల పాటు ఉంచాలి. ఆ తరవాత అవి ఐస్ క్యూబ్స్ లా తయారవుతాయి. వీటిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి.

తరవాత ఏం చేయాలంటే

ఈ క్యూబ్స్ ని ఓ గ్లాస్ లోకి తీసుకోవాలి. ఆ తరవాత అందులో గోరు వెచ్చని నీళ్లు పోయాలి. ఆ వేడికి క్యూబ్స్ కరిగిపోతాయి. కరిగిపోయి జ్యూస్ లా తయారైన తరవాత అందులో ఓ టేబుల్ స్పూన్ లేదా సరిపడా రాక్ సాల్ట్ వేసుకోవాలి. ఉప్పు కలిసిపోయేంత వరకూ బాగా మిక్స్ చేయాలి. కాసేపట్లోనే ఈ జ్యూస్ తాగేందుకు సిద్ధమైపోతుంది. ఈ జ్యూస్ ని రోజూ తీసుకుంటే మూడు రెట్లు వేగంగా జుట్టు పెరుగుతుంది. దీంతో పాటు ఇతర సమస్యలు కూడా క్రమంగా తగ్గిపోతాయి.

ఎప్పుడు తీసుకుంటే మంచిది

ఈ ఆమ్లా ఐస్ క్యూబ్స్ జ్యూస్ ని రోజూ తాగొచ్చు. అయితే..ఎప్పుడు పడితే అప్పుడు తీసుకోవడం వల్ల పెద్దగా రిజల్ట్ కనిపించకపోవచ్చు. అందుకే..ఉదయమే పరగడుపున తాగితే మంచిది. ఒకేసారి ఐదారు క్యూబ్స్ వాడాల్సిన అవసరం లేదు. ఓ సారి ఐస్ ట్రేలో జ్యూస్ ని నింపి పెట్టుకుని రోజుకి రెండు లేదా మూడు చొప్పున వాడుకుంటే సరిపోతుంది. ఇలా తీసుకుంటే తక్కువ రోజుల్లోనే జుట్టు ఆరోగ్యకరంగా మారిపోతుంది. ముఖ్యంగా చుండ్రు, దురద లాంటి సమస్యలు తగ్గిపోయి దృఢంగా అవుతుంది. మిగతా చిట్కాలతో పోల్చి చూస్తే మూడు రెట్లు అధికగా హెయిర్ గ్రోత్ ఉంటుంది.

ప్రయోజనాలు



ఉసిరిలో ఉండే విటమిన్ సి, ఐరన్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడతాయి. హెయిర్ హెల్తీగా ఉండాలంటే ఈ పోషకాలన్నీ అవసరమే. నిజానికి..జుట్టు పెరుగుదలకు కొల్లాజెన్ ఎంతో అవసరం. ఈ కొల్లాజెన్ ఎక్కువ మొత్తంలో విడుదల అయ్యేలా ఉసిరి తోడ్పడుతుంది. ఉసిరి జ్యూస్ రోజూ తీసుకుంటే జుట్టు కుదుళ్లు బలంగా మారతాయి. హెయిర్ ఫాల్ సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. తలస్నానం చేసే ముందు ఉసిరి రసాన్ని జుట్టుకి పట్టిస్తే మంచిది. ఆ తరవాత స్నానం చేస్తే జుట్టుకి కావాల్సిన పోషకాలన్నీ సరైన విధంగా అందుతాయి.

గమనిక:ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి.

రిపబ్లిక్ స్పోర్ట్స్

ఆర్సీబీకి రూ.20 కోట్లు, పంజాబ్ కింగ్స్కు రూ.12.5 కోట్లు!

ఐపీఎల్ 2025 ట్రోఫీ విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రైజ్ మనీగా 20 కోట్ల రూపాయలను సొంతం చేసుకుంది. రన్నరప్ గా నిలిచిన పంజాబ్ కింగ్స్ 12.5 కోట్ల రూపాయలు పొందింది.

ఐపీఎల్ 2025 ట్రోఫీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రైజ్ మనీగా 20 కోట్ల రూపాయలను సొంతం చేసుకుంది. రన్నరప్ గా నిలిచిన పంజాబ్ కింగ్స్ 12.5 కోట్ల రూపాయలు పొందింది. ఆర్సీబీకి ఇదే తొలి ఐపీఎల్ టైటిల్ కావడం గమనార్హం. గతంలో ఈ టీమ్ 2009, 2011, 2016లో ఫైనల్స్కు చేరుకుంది. కానీ చివర్లో బోల్తా పడింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ.. బెంగళూరు జట్టు ఐపీఎల్ 2025 ట్రోఫీని కైవసం చేసుకుంది. క్వాలిఫయర్ -2లో ఓడిపోయి, మూడో స్థానంలో నిలిచిన ముంబయి ఇండియన్స్ జట్టుకు రూ.7 కోట్లు దక్కాయి. ఎలిమినేటర్లో పరాజయం పాలై, నాలుగో స్థానానికి పరిమితమైన గుజరాత్ టైటాన్స్ రూ.6.5 కోట్లు తమ ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు 2008 సీజన్లో ప్రైజ్మనీ రూ.4.8 కోట్లుగా ఉండేది. రన్నరప్పకు 2.4 కోట్లు దక్కేవి. అప్పటి నుంచి క్రమంగా ప్రైజ్మనీ పెరుగుతూ వస్తోంది.

దిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషనూ అవార్డు

'బెస్ట్ పిచ్ అండ్ గ్రౌండ్' అవార్డును ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సొంతం చేసుకుంది. డీడీసీఏ రూ.50 లక్షలు గెలుచుకుంది. ఈ సీజన్లో అరుణ్జైట్లీ స్టేడియంలో ఏడు ఐపీఎల్ మ్యాచ్లు జరిగాయి. 'ఈ అవార్డు మా క్యూరేటర్లు, సిబ్బంది, యాజమాన్యం అవిశ్రాంత కృషికి నిదర్శనం. క్రికెట్ మౌలిక సదుపాయాల్లో అత్యున్నత ప్రమాణాలు కొనసాగించడానికి మేము కట్టుబడి ఉన్నాం' అని డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ఈ సందర్భంగా అన్నాడు.

ఎవరెవరు.. ఎంత గెలుచుకున్నారంటే..

అత్యధిక పరుగుల వీరుడిగా ఆరెంజ్ క్యాప్పు సొంతం చేసుకున్న గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయిసుదర్శన్ (759 రన్స్), అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచి, పర్పుల్ క్యాప్ సాధించిన ప్రసిద్ధకృష్ణ (25 వికెట్లు) చెరో రూ.10 లక్షలు గెలుచుకున్నారు. ఎమర్జింగ్ ప్లేయర్గా సాయి సుదర్శన్ మరో రూ.10 లక్షలు, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ రూ.15లక్షలు, సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్గా నిలిచిన వైభవ్ సూర్యవంశీ రూ.10 లక్షలతో పాటు, కారు, బెస్ట్ క్యాచ్ విన్నర్గా నిలిచిన కమిందు మెండిస్ రూ.10 లక్షలు, మోస్ట్ డాట్బాల్స్ సంధించిన మహ్మద్ సిరాజ్ రూ.10 లక్షలు గెలుచుకున్నారు. ఫెయిర్ ప్లే అవార్డును చెన్నై సూపర్ కింగ్స్ (రూ.10 లక్షలు) సొంతం చేసుకుంది.